నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | KHAMMAM | పేజీలు : 12 PAGES




# ఎవుసం ఎండుల్లే..

## కాంగ్రెసొస్తే రైతు ఖతమే

- వ్యవసాయరంగం మంట కలుస్తది
- అన్నదాతల ఆత్మహత్యలు మొదలైతయ్..
- మళ్లీ దళారులు రాజ్యమేలుతరు
- '3 గంటలు-10హెచ్‌పీ' తో ముప్పు తప్పదు
- పల్లెల్లో భయాందోళనలకు గురవుతున్న రైతులు
- కాంగ్రెస్ నేతల మాటలపై చిర్రెత్తుతున్న అన్నదాతలు

ఎన్నికల వేళ కాంగ్రెసోళ్ల మాటలు రైతన్నలకు కునుకు లేకుండా చేస్తున్నాయి. మూడు గంటల కరెంటుతో పంటలు పండించుకోవచ్చని, 10హెచ్‌పీ మోటర్‌తో నీరు పారించుకోవచ్చని చెబుతున్న కాంగ్రెస్ నేతల వెర్రిమాటలపై అన్నదాతలు చిర్రెత్తుతున్నారు. అధికారంలోకి వస్తే మంచి చేసేదిపోయి.. 24 గంటల ఉచిత కరెంట్‌కు బదులు 3 గంటలు ఇస్తామని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోండి అని చెబుతూ రైతులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. కర్షకులపై కాంగ్రెస్ నేతలు కక్షగట్టి రోజుకో విధంగా మాట్లాడుతూ వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారు. దీంతో రైతులు హస్తం పార్టీపై కన్నెర్ర చేస్తున్నారు. ప్రస్తుతం ఏ టెన్షన్ లేకుండా వ్యవసాయం చేసుకుంటూ సాఫీగా సాగుతున్న తమ బతుకులను ఆగం చేస్తారా.. అని మండిపడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయరంగం పూర్తిగా నిర్వీర్యమవుతుందని, దళారులు రాజ్యమేలుతరని గొంతెత్తి ఘోషిస్తున్నారు. ఆగమాగంగా ఉన్న తమ బతుకులను ప్రశాంతంగా ఉండేలా చేసిన సీఎం కేసీఆర్‌కే తమ మద్దతు అని ప్రకటిస్తున్నారు. **– ఖమ్మం, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

నిండా ముంచే కాంగ్రెసోళ్లను నమ్మం 10



బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో గద ఎత్తిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

12

## వరదల్లో నేనే.. ఆపదలో నేనే..

- మరి ఖమ్మం ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఎక్కడ?
- గొంగళిపురుగులా ఉన్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చా..
- హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఖమ్మం నగరాన్ని తీర్చిదిద్దా..
- మరింత అభివృద్ధి కోసం మరోసారి నన్ను దీవించి గెలిపించండి
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్


